శారదాంబా శతకము

అను

ప్రజాహ్లాదయము





గ్రంథకర్త,

నత్తినపల్లి హనుమంతరావు.

శ్రీ

శారదాంబాశతకము.

[illegible] దయము.



[illegible] రాయ విరచితము

[illegible] శ్రీరామలింగేశ్వర [illegible] మిల్ వారి

ద్రవ్యసహాయ్యమున

[illegible] రాజ్య ముద్రాశాలయందు,

[illegible] వేంకటసుబ్బారావుగారిచే

ముద్రింపఁబడి,

గ్రంథకర్తచే ప్రకటింపబడెను.

మొదటికూర్పు ౫౦౦ ప్రతులు.

[illegible]

వె. రు. [illegible]

వంశవృక్షము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

4 లక్ష్మీనారాయణగారు

3 [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

3 [illegible]



శ్రీశారదాంబాయైనమః।

పీఠిక

గుణగ్రహణ పారీణులరగు చదువరులారా!

లోకములో గొంతెత్తి పాడవలయునను నియమము లేదు. ఉన్నచో విచక్షణాదక్షుఁడగు సృష్టికర్త యన్నిఁటికి వాక్కు నొసఁగియుండఁడు. ఆనియమము కోర్కెల స్వాధీనములో నున్నది, చిన్నలో, పెద్దలో. ఎన్నియననేమి! కాకి గానమాధుర్యమున కానందించువారును గలరు. అందరును గలకంఠపలుకులలో నొలుకు నానందము ననుభవింపలేరు. అందఱకది లభ్యమును, రుచ్యమును గూడ కాదు. కావున నీ లోకము భిన్నభిన్న రుచులకిలవాలైనది. ఒకులయానందమెటులున్నను, నిర్వ్యాజదయాశాలియగు దేవాదిదేవుఁడొసఁగిన సాధనసామగ్రిని సార్థకపరచుకొని గ్రాహకులు ధన్యులగుట తమవిధి. ఆత్మీయభక్తిప్రసరప్రవాహణమునకే యీ శతకము రచింపఁబడినది. కనుకనే ప్రాచీన శతకకర్తలయడుగు జాడలనుగాని, నవీనకవుల నూత్నపుంతలనుగాని కేవల మనుసరింపలేక పిప్పిగంతు లిడుటయైనది. పిప్పిగంతులును తమ్మొందరు చప్పరింతురో యందరికిని మడియగు వారి మెప్పులను గూడ గడింపఁగలవు. ఈపద్యములు సాధారణముగ దారినను చుచుఁ దోచక నిర్వికారుఁడగు భగవంతుని లీలలను, మానవుల రుచులను, కలిగతుల నెంచుచు వ్రాయఁబడినవి.

గాని తగినయట్టి హాస్యము లోని వ్రాసిన కావు. "పద్యములు వ్రాయుట కష్టప్రహాసము లేమీటయ్యా!" యనకుడు. అవి అనుభవైక వేద్యములు. ఈసిరికమునకు ప్రజాస్వామ్యమును నామాంతరముచితమని తోచి యాటులుంచబడెను. ౯౯ వ పద్యములో వివరింపబడిన నాయకుసమర్థత వాస్తవమైనది. అయిన సత్య స్ఫూర్తికైగల యువస్నేహమే సర్వ కీర్తి ప్రకటనమునకుఁ బుద్ధి కొల్పినది.

కాంగ్రెసు ఏదియు మహాజన సభాసందర్భమున కలిగినపు పరిచయము బంధుపోకకు నా బాల్యమిత్రులగు శ్రీయుత మిక్కిలినేని మాళయ్యచౌదరిగారు చదువుల తటస్థించినది. నాకుగల గ్రంథముద్రణాపేక్ష నెరిగినయంత వారాశాపూరితవాగ్దానమునొసగిరి. తరువాత కొన్నాళ్లకు ఉదారహృదయులగు శ్రీయుత కన్నెగంటి వేంకయ్యచౌదరిగారికి కీర్తికమును వినిపించి ఏ సి.సి. క్షేత్రము న గడనకీర్తనము రెత్తవోవునా? వారును శ్రీమాళయ్యగారి వాగ్దానము నానందమున నామోదించిరి. సజ్జనులెప్పుడును స్వీయలాభమునే జూడరు. కనుకనే తాము వ్యవహరించుచున్న కైసమిల్ పేరనే ధర్మమును జరిపి ఫలమును భాగస్వాములకు పంచిరి. భాషాసంబంధమైనట్టియు శాశ్వతము లైనట్టియు నిట్టిధర్మము లెప్పుడును యీ మిల్లుపక్షమున జరుగుగాక! యని కోరుచున్నాను. ఈసందర్భమున శ్రీరామలింగేశ్వర సమిల్లు వారికే సంతయుఁ గృతిజ్ఞుడను. ఈగ్రంథప్రకటనమునకు పలువిధముల సాయపడిన బంధుమిత్రుల పేరెన్నుటను మరువ తగినది కాదు. నాటివాగ్దా

నము నేటివరకు కావ్యరూపము దాల్చకుండుటకు నామాంద్యమే కారణము. తాత్కాలికముగ నేను దుగ్గిరాల బోర్డు హైస్కూలు (సాంఘికోన్నత పాఠశాల) నందాంధ్ర పాధ్యాయుండనుగ నుండుట తటస్థించిన కాలముననే దీనినచ్చునకొసగుటయు సంభవించుటచే నచ్చుతప్పులను గూడ సవరించుకొనజాలనైతిని. ముందుపుటలో గల సవరణపట్టికన చదువరులనుసరింప ప్రార్థితులు. ఇది ప్రారంభ ప్రయత్నమగుటచే నా తప్పులను మన్నింప చదువరులను వేడుచున్నాను. సహృదయులట్టివాటిని దెలుపుచో మున్ముందు సవరించుకొందును.

భాషాభిమానులారా!

నేను సుప్రసిద్ధాంధ్ర పత్రికలకు రాజకీయ భాషా సాంఘికములను గురించి అప్పుడప్పుడు వ్రాసిన పద్యములొక పుస్తకముగ ప్రకటింపగోరుచున్నాను. కాన ద్రవ్య సాయమొసరింప దాతలను కోరుచున్నాను.

విధేయుడు,

రక్తాక్షి సంవత్సర — సత్తెనపల్లి హనుమంతరావు,

ఫాల్గుణ శు ౫ లు. — దుగ్గిరాల.

శుక్రవారము ౨౭-౨-౧౯౨౫



సవరణపట్టిక

పద్యముసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౫	౮	దేశచరిత్రయగా	సోస్వయమాయినగాక
౨౬	౮	యూన	యాస
౨౯	౧	ధ్యయన	ధ్యయన
౩౫	౧	మాత్రనే	మాత్రనే
౩౬	౧	ధనివం	ధనవం
౪౨	౫	బ్రాహ్మ్రే	బ్రాహ్మలు
	౬	బ్రాహ్మలా	బ్రహ్మలా
౪౩	౧	నాడుచు	గాడుచు
	౫	గూగించు	త్యాగించు
	౧౦	నోరరారు	నోక్రారు
౪౪	౧౦	మానిసు	మానసు
౪౫	౧	సుంగ్రి	సుండె
	౯	కితరులు	నితరులు
౫౭	౩	గళ్ళి	గట్టి
౬౧	౪	క్షగ	క్షాగ
౬౪		శేళ్ళిక	మేళిక
౬౮	౧	కుముకుస్సై	కుముకలై
౬౯	౧	పదవిశేంగటొట్టు	భక్తిగడగొలు
	౯	మందము	ముండము
౭౧	౩	కత్రీగ వుడె	కత్రీగాడు
౭౪	౭	వానుసు	వాసు
	౯	శులుసు	శులము
౭౫	౨	పగరాంశ	పగకాంత
౭౯	౧౧	కంబుల	కంబులు
౮౨	౧	శోదగణ	శోస్నత
౯౫	౮	సూసిం	ఎరసిం

సీ॥ గణపతి నెదలోన ♦ గణుతించుచుండిన
జనువు నాయువు లొసంగి ♦ సాకుచుండు
పరమేష్ఠి దలఁచిన ♦ గరుణించి యాతఁడు
వాయునిద్దనదీ ♦ ర్ఘాయువొసఁగు
విష్ణుని ప్రార్థింప ♦ వేడ్క తోడ్కొని ఘనముల
శిక్షించి, భక్తుల ♦ రక్షసేయు
నభవు నెప్పుడు నాత్మ ♦ నారాధనము సేయు
నణిమాది సిద్ధులు ♦ నాతఁడొసఁగు
తే॥ గీ॥ చదువు నాయువు నైశ్వర్య ♦ సంతతులను
సతత మొసఁగెదు నీ దయా ♦ సాగరంబె
కానఁ దొలుత నిను గొల్తు ♦ గావరావె!
సద్గుణకదంబ జగదంబ ♦ శారదాంబ! ౧

సీ॥ ముమ్మూర్తులను గన్న ♦ మోదమబ్బిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బె నేని
ముగురమ్మలను గన్న ♦ మోదమబ్బిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయె నేని;
దివ్యలోకంబుల ♦ దేజరిల్లిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బె నేని;
శిష్టత్వ మొనగూడి ♦ శ్రీయు మొదవినట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయె నేని;
గీ॥ ముగురు మూర్తుల శక్తియు నా ♦ మూవురమ్మ
లాదిగాఁగల దివ్యుల ♦ యాదరంబు
లందినటు నాకు నీదర్శ ♦ నంబు దేవి!
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

సీ॥ ఈల నేర్వని యతం ♦ డేటి కీధినయట్లు
కంఠమాధుర్యలేని ♦ గానరక్తి
అందని ఫలముల ♦ కెగ్గులెత్తిన యట్లు
పుణ్యమే మెఱుఁగని ♦ బురుషముక్తి
మాఁచకమ్మకు సంతు ♦ మహిమ గల్గినట్లుండు
బుంస్త్వహీనునికైన ♦ పొలతిరక్తి
ఉరుబలశూన్యుని ♦ యోధత్వమట్లుండు
సిలపేదకును గల ♦ యీవిసక్తి
తే॥ గీ॥ అక్లె సాహిత్య పాండిత్య ♦ మసలు లేని
కవుల గతిగూడ దయతోడ ♦ గనుము తల్లి
భక్తి ప్రాధాన్య మగుగాదె? ♦ శక్తినియవె
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౫

సీ॥ పద్య ప్రబంధమా? ♦ గద్య ప్రబంధమా?
నాటకంబా యిది? ♦ నవల యగున?
కథలపుట్టయొ లేక ♦ గానధోరణియౌన?
వ్యాసమా గాకున్న ♦ యేసుకథయ?
వార్తలందించెడు ♦ వారపత్రికయౌన
చిత్రరువుల జూపు ♦ పొత్తమ యిది?
పౌరాణికంబౌన ♦ భారతగాథయా?
దేశచరిత్రయా? ♦ హాస్యమౌన?
గీ॥ యేటికీ శతకంబు మే ♦ మిపుడు చదువఁ
గలదె లాభంబు? ♦ మాకంచు కలతఁజెందు
నాగరకులకు చదు వను ♦ రాగమొసఁగు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౬

సీ॥ పర్వతవర్ధని ♦ పదిలంబుగానందు
సేతుసమీపస్థ ♦ సీమలందు
నలివేలు మంగతా ♦ నెలమివసించును
వేంకటాచలదివ్య ♦ వీధులందు
కనకదుర్గాదేవి ♦ కాపురం బొనరించు
కృష్ణవేణీప్రాంత ♦ గిరులయందు
అన్నపూర్ణాంబిక ♦ యధివసించుచునుండు
జాహ్నవీ పరిసర ♦ స్థలములందు
గీ॥ తల్లి! నీసుస్వరూపంబు ♦ తావకీన
ప్రతిభ లేనట్టి రిక్తమౌ ♦ ప్రాంతమేది?
ఇందునందున నెందున ♦ నీవుగాదె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ గడ్డిపోచను నల ♦ ఘనవజ్రమందున
దారువులోనను ♦ మేరువందు
పూలను, పిందల ♦ పొలుపగు ఫలముల
గాలియందగ్నిలో ♦ కడలిలోన
చలిచీమలోనను ♦ సామజంబందున
దినమండలంబున ♦ నిందునందు
వాలలోపలమరి ♦ పాషాణమందున
జనపదంబుల నెడ ♦ వనములందు
గీ॥ మృగములందు, ఖగముల ♦ బన్నగములందు
మనుజులందున క్రిములలో ♦ ననవరతము
వెలయు, నీశుస్వరూపమే ♦ నెలమిదలతు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ అంబుధికన్య నీ ♦ కత్తగారగుగదా
మాకులోటేమింక? ♦ మాతజగతి
సృష్టిరక్షణభార ♦ ధూర్వహుండగుహరి
మామ నీకగు గద్దె ♦ మాకుకొఱత?
వేదాధికారి నీ ♦ విభుడెయయ్యెనుగదా
యేమితక్కువమాకు ♦ నిలనుతల్లి!
విద్యాధికారాన ♦ వెలయుచుండితివీవె
లోపంబు మాకేమి ♦ లోకమాత?
గీ॥ యిహాపరంబు లొసఁగుదు ♦ వీవుకాన
ముక్తి యొరచేతిదగునిదు ♦ భక్తతతికి
నేరమేమున్న సైరించి ♦ దారిజూపు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ జగతియందేటికి ♦ జన్మించితిమి మేము?
జన్మమేరీతిని ♦ సఫలతగన?
దారపుత్రాదుల ♦ తగులంబు విడుటెట్లు?
ధనధాన్యములకాంక్ష ♦ తప్పుటెట్లు?
దేహాభిమానంబు ♦ దెగగోయు టేరీతి
అడగుటెట్టులొ తల్లి! ♦ అహము మాకు?
ఐహిక వాంఛలు ♦ యణగించుటదెట్లొ
యాముష్మికసుఖంబు ♦ లలముటెట్లొ?
గీ॥ ఈషణాజాల సుడిబడి ♦ దోషకుండ
మందుబడు మమ్ము రక్షింప ♦ ముందునిలచి
చేయునందించి నీలోన ♦ చేర్చుకొమ్మ
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౮

శ్రీ

శారదాంబాశతకము.

అను

ప్రజ [illegible] దయము.



సత్తెనపల్లి [illegible] రాయ విరచితము.

దుగ్గిరాల శ్రీరామలింగేశ్వర రైస్‌మిల్ వారి

ద్రవ్యసహాయ్యమున

స్వరాజ్య ముద్రాశాలయందు,

కొల్లి వేంకటసుబ్బారావుగారిచే

ముద్రింపఁబడి,

గ్రంథకర్తచే ప్రకటింపబడియె.

మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు.

దుగ్గిరాల.

వెల. రు. ౦-౪-౦

వంశపరంపర

గురవయ్యగారు

రామయ్యగారు

లింగయ్యగారు

౧ బాపయ్యగారు

...య్యగారు

2 లింగయ్యగారు

3 కాంతయ్యగారు

4 లక్ష్మీనారాయణగారు

...రయ్య

౨ బాపయ్య

౨. రామయ్యగారు

పేరయ్యగారు

1 పేరయ్యగారు

2 లింగయ్యగారు

3 లక్ష్మీనారాయణగారు

4 ...

వెంకటరామయ్య



సీ॥ బాల్య మానందాబ్ధి ♦ బడిపోవు నావల
కౌమార మాటల ♦ గడచుచుండు
యౌవనంబున మోహ ♦ మావహిల్లుచు నుండు
వార్ధక్యమున శక్తి ♦ వాడిపోవు
ఐశ్వర్య మెంతైన ♦ మసుముల పాలయి
లేమిడి తల పైకి ♦ లేవనీదు
దేహ దార్ఢ్యంబాత్మ ♦ దీప్తి నన్మూలించు
నీరసస్థితి దేని ♦ నోర్వనీదు
గీ॥ మేనయస్సున, నేదశ ♦ నెట్టి సమయ
మందు నిను మది దలచుచు ♦ నుండునమ్మ!
కలిని మముబ్రోవుమా భక్తి సం ♦ కలితులగు సు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౧౫

సీ॥ ఆలుబిడ్డలు భ్రాతృ ♦ లాప్తులు పరిజను
లంత్యకాలంబున ♦ కడ్డురారు
ధనధాన్యరాసులు ♦ ధైర్యప్రతాపముల్
మరణింపకుండగా ♦ మాన్పలేవు
బిరుదు లుద్యోగాలు ♦ భేషజా లంకెలు
నవసాన దశకేవి ♦ యడ్డురావు
ఇండ్లు మిద్దెలు మేడ ♦ లీనాము లానంద
వనము లంత్యానకు ♦ బనికిరావు
గీ॥ ఏటికీ తుచ్ఛ భ్రాంతులు ♦ యెప్పుడైన
నీపదధ్యానమేగదా ♦ నిత్యపదవి;
యైహికాముష్మికంబుల ♦ కాస్పదంబు
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౬

సీ॥ వంశాభివృద్ధికై ♦ వనితను పెండ్లాడి
కాంక్షించి మించిన ♦ కన్నతండ్రి
గోత్రాభివృద్ధికై ♦ కొడుకులఁ గని చాల
కరుణతో పెంచిన ♦ కన్నతండ్రి
కులగౌరవాధిక్య ♦ ముల రక్షసేయుచు
కష్టాలకోర్చిన ♦ కన్నతండ్రి
నిస్సారసంసార ♦ నీరధినుండియు
గడతేరఁగోరు ♦ కన్నతండ్రి
తే॥ అట్టి మమ్ముఁగన్న తండ్రికే ♦ మట్టుతుదకు
భక్తి, భయ, గౌరవోచిత ♦ భావమునను
సేవలను జేయవలయునో ♦ చెప్పుమమ్మ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౦

సీ॥ రాజరోగంబునఁ ♦ రాపిడి పడువారు
భూతరోగంబున ♦ బొగులువారు
నేత్రరోగంబున ♦ నీరసించెడువారు
వ్రణబాధ వలనను ♦ వనరువారు
సుఖసంకటంబుల ♦ స్రుక్కుచుండెడువారు
సంగతై కల్యాణ ♦ క్రుంగువారు
దోషాల నొసరించి ♦ దురపిల్లువారును
ఘనమనోవ్యాధిచే ♦ గ్రాగువారు
గీ॥ నగుచు కృశియించి కృశియించి ♦ బొగులుచుంద్రు
కాని భవదీయ రమణీయ ♦ మానసీయ
చరిత సంస్మరణంబును ♦ సలుపరెవరు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౧

సీ॥ తల్లిదండ్రులనెందు ♦ దద్దయు భక్తితో
సేవించుచుండుట ♦ పావనంబు
గురుజనంబులఁగన్నఁ ♦ గరములు జోడించి
వినయమ్ముఁ జూపుట ♦ ఘనతరంబు
జీవకోటిని కృపా ♦ భావంబు తోడను
వీక్షించుచుండుట ♦ మోక్షదంబు
మాతృదేశోద్ధార ♦ మహిత కృత్యంబుల
వర్తించుచుండుట ♦ కీర్తిదంబు
గీ॥ మాతపితలను గురువుల ♦ మాతృదేశ
సేవకాళిని సతతంబు ♦ బ్రోవగల్గు
నతని నడవడి గదనీకు ♦ హితకరంబు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౨
సీ॥ వేషభాషలలోన ♦ వెలలేని ఘనయుక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
వేదమయాచార ♦ విధులలో ఘనశక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గురువృద్ధ భక్తియం ♦ దురుతరంబగు రక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
ఆర్యుల సాంప్రదా ♦ యాదులందున ముక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గీ॥ అనుచు మాభారతీయుల ♦ కహరహంబు
బోధలొనరించి వృద్ధికి ♦ బోవునట్లు
దయను వీక్షించి రక్షించు ♦ తల్లివమ్మ
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౩

సీ॥ నీసేవచేతనే ♦ నిఖిల మానవలోక
మత్యంత తేజంబు ♦ నరసియుంట
నీపదధ్యానంపు ♦ నియమము వలననే
యఖిల జనంబాత్మ ♦ నరసికొనుట
నీభజనాభ్యాస ♦ నియతిచేతనె గదా
ప్రజల కానందంబు ♦ ప్రాప్తిగనుట
నీదు సందర్శనా ♦ మోదముతోటనె గదా
జనులు సౌఖ్యంబుల ♦ మనుచునుంట
గీ॥ అరయ నీభక్తిపరులయి ♦ వరలుచుంట
నిత్య సంతృప్తిచే నరుల్ ♦ నెగడుచుండి
రట్టినీరక్షకిడుదునే ♦ నంజలులను
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౮

సీ॥ పూర్ణ యౌవనభాగ్య ♦ భోగుడైనను నేమి;
సరస వాక్చాతురి ♦ నరయకున్న
రూప రేఖ విలాస ♦ రూఢుడైనను నేమి,
నీతి విద్యలగతు ♦ లెరుగకున్న
ధనదాన్య విభవ ని ♦ ధానుడైననునేమి,
దాతృత్వ మిసుమంత ♦ దవులకున్న
రాజ రాజై భువి ♦ రాజిల్లఁగా నేమి.
పౌరుషౌదార్యముల్ ♦ బడయకున్న
గీ॥ బలము రూపము నైశ్వర్య ♦ ప్రాభవంబు
లుండి ఫలమేమి, భవదీయ ♦ దండిభక్తి
లేకయుండిన జనులకు ♦ లేదుముక్తి
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౯

శ్రీగాంగాంబాయై నమః

పీఠిక

గుణగ్రహణ పారీణులగు చదువరులారా!

లోకములో గొప్పవారెందరు పుట్టవలయునను నియమము లేదు. ఉన్నచో విచక్షణాదక్షుండగు సృష్టికర్త యిన్నిటికి వాక్యసోకి యుండడు. ఆనియమము లోకుల స్వాధీనములో నున్నది, ఉన్నలో, పెద్దలో. ఎన్నకనేమి! కాకి గానమునకున్ను నును కాసందించువారును గలరు. అందఱును గలకంఠపలుకులలో సొలుకు నానందము ననుభవింప లేరు. అందఱకది భాగ్యమును, దుర్లభమును గాదు కాదు. కావుననే లోకము భిన్నభిన్న రుచులకిలవాలైనది. ఒకలపూ పండ నెంగిలెన్నను, విరాగ్యబడవములోలియగు దేవాదిదేవు డోపుడుగిన సాధనసామగ్రిని సార్థకపరచుకొని గ్రాహకులు ధన్యులగుట విధి. ఆస్తికనాస్తికసమ్మేళనమునకే యీగీత నిముచిత్రింపబడినది. కనుకనే పాత్రచిత్రణకట్టియందగు జాడలనుగాని, నవీనకవులనూతనపుఫక్కిగాని కేవలము సరింపలేక ఎవ్వరెంతటి వినుకువైనది. ఎవ్వరెంతటులును మానిస్సారం వరకు చప్పరింతురో యంతటికిమాడియగు వారి మెప్పులను గూడ నాశింపగలవు. ఉపన్యాసములు సాధారణముగ దానవము చుచుండ దోచక నిర్వికారుండగు భగవంతుని లీలలను, మానవుల రుచులను, కలిగను సంయోగము వాయబడినవి

గాని తగినయట్టి హాస్యముతో వ్రాసినవి కావు. "హాస్యములు వ్రాయుట కష్టసాధనము లేమిటయ్యా!" అనకుడు. అవి అనుభవైక వేద్యములు. ఈనాటకమునకు ప్రజాహ్లాదము అను నామాంతరము చిలకమర్తి తోచి యాటులుంచినను. ౯౯ వ పద్యములో వివరింపబడిన నాయకసమర్థత వాస్తవమైనది. అయిన సత్యస్ఫూర్తిగల యుత్సాహవేదన్నైతేక ప్రకటనమునకు బుద్ధి కొల్పినది.

కాకినాడ దేశీయ మహాజన సభాసందర్భమున కలిగినపు ఉపకారము నాలుగుపోకకు నా బాల్యమిత్రులగు శ్రీయుత మిక్కిలినేని మల్లయ్యచౌదరిగారు చదువుట తటస్థించినది. నాటకముల గ్రంథముద్రణాపేక్ష నెరిగినయంత వారాశాపూరితవాగ్దానమొనర్చిరి. తరువాత కొన్నాళ్లకు ఉదారహృదయులగు శ్రీయుత కన్నెగంటి వేంకటయ్య చౌదరిగారికీ కీర్తనమును వినిపించితిని. సుక్షేత్రమునబడిన విత్తనము రిత్తవోవునా? వారును శ్రీమల్లయ్యగారి వాగ్దానము నానందమున నామోదించిరి. సజ్జనులెప్పుడును స్వీయలాభమునే జూడరు. కనుకనే తాము వ్యవహరించుచున్న రైసుమిల్ పేరనే ధర్మమును జరిపి ఫలమును భాగస్వాములకు పంచిరి. భాషాసంబంధమైనట్టియు శాశ్వతము లైనట్టియు నిట్టిధర్మము లెప్పుడును యీమిల్లుపక్షమున జరుగుగాక! యని కోరుచున్నాను. ఈసందర్భమున శ్రీరామలింగేశ్వర రైసుమిల్లు వారికే నెంతయుఁ గృతజ్ఞుడను. ఈగ్రంథప్రకటనమునకు పలువిధముల నాయపడిన బంధుమిత్రుల మేలెన్నడును మరువ దగినది కాదు. నాటివాస్ట

నము నేటివరకు కావ్యరూపము దాల్చకుండుటకు నామాంద్యమే కారణము. తాత్కాలికముగ నేను దుగ్గిరాల బోర్డు హైస్కూలు(సాంఘికోన్నత పాఠశాల)యందాంధ్రోపాధ్యాయుడనుగ నుండుట తటస్థించిన కాలముననే దీనినచ్చునకొసగుటయు సంభవించుటచే నచ్చుతప్పులను గూడ సవరించుకొనజాలనైతిని. ముందుపుటలలో గల సవరణపట్టికను చదువరులనుసరింప ప్రార్థితులు. ఇది ప్రారంభ ప్రయత్నమగుటచే నా తప్పులను మన్నింప చదువరులను వేడుచున్నాను. సహృదయులట్టివాటిని దెలుపుచో ముందు సవరించుకొందును.

భాషాభిమానులారా!

నేను సుప్రసిద్ధాంధ్ర పత్రికలకు రాజకీయ భాషా సాంఘికములను గురించి అప్పుడప్పుడు వ్రాసిన పద్యములొక పుస్తకముగ ప్రకటింపగోరుచున్నాను. కాన ద్రవ్య సాయమొసరింప దాతలను కోరుచున్నాను.

విధేయుడు

రక్తాక్షి సంవత్సర ఫాల్గుణ శు ౫ లు.
శుక్రవారము ౨౭-౨-౧౯౨౫

నర్తనపల్లి హనుమంతరావు,
దుగ్గిరాల.



సవరణపట్టిక

పద్యము సంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౫	౧	దేశచరిత్రయా	నాసృష్ణమాయాతగాక
౨౬	౧	యూన	యూప
౨౯	౦	ధ్యాయన	ధ్యాయన
౩౫		మాత్రినే	మాత్రినే
౩౬		గృనివం	గృనివం
౪౨	౫	బ్రాహ్మణ	బ్రాహ్మలు
	౬	బ్రాహ్మలా	బ్రాహ్మలా
౪౩	౩	నాడుచు	లాడుచు
	౫	యానిలు	త్యాగిలు
	౧౦	నాకరాగు	నాకృగు
౪౪	౧౦	మానిసు	మానిసు
౪౫		నం	నం
	౬	కితియులు	కితిలు
౫౭	౭	నిశ్చి	నిట్టు
౬౦	౪	క్షిగా	క్షాగా
౬౪		నేకిక	మేటికి
౭౧	౦	కుమతనుకై	కుమతనుల
౬౯	౦	పదవిశెందగటోట్లు	ధిక్కిగానిట్టుతోట్లు
	౯	మందము	మందము
౭౦	౭	కిక్రినాహుడు	కిక్రినాహుడు
౭౪	౭	వానిను	వాను
	౯	శలను	శలము
౭౫	౨	పగారంతి	పనికాంతి
౭౯	౧౦	కిబులు	కిఒబులు
౧౨	౦	శ్రోత్రగణ	శ్రోన్నతి
౯౫	౧	సాసిం	సాసిం

శ్రీ

శారదాంబాయైనమః

శారదాంబా శతకము.

సీ॥ శ్రీమించు భారత ♦ క్షితికి బూజ్యంబవు
గావె! రూపసుధదాంబ! ♦ జ్ఞానబింబ!
పావనంబగు నీదు ♦ సేవ గావలెనంచు
కోరుదు నెదలోన ♦ గుణనిధాన
దేవ మానవకోటిఁ ♦ గావఁజాలుదుసుమ్మ
నిను దలంచుచు నుందు ♦ దును నిజమ్ము
అఖిలార్య జనులు ని ♦ న్నారాధనము జేసి
కృతకృత్యులగుచు దు ♦ ర్గతులఁ బాసి
గీ॥ ధన్యతములయి, పుణ్యులు ♦ గణ్యులగుచు
ముక్తి గను జెల్ల నిన్నను ♦ రక్తిఁ తోఁడ
గొలుచుకలతన్నని గానని ♦ దొలుత గొలుతు
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౧

సీ॥ గణపతి నెదిలోన ♦ బ్రణుతించుచుండిన
జనువు నామూల్లోసంగి ♦ సాకుచుంచు
పరమేష్ఠి దలంచిన ♦ గరుణించి యూతండు
వాయునిచ్చిన దీ ♦ ర్ఘాయువొసంగు
విష్ణుని ప్రార్థింప ♦ వేడ్కతో సంఘముల
శిక్షించి, భక్తుల ♦ రక్షసేయు
నభవు నెప్పుడు నాత్మ ♦ నారాధనము సేయు
నణిమాది సిద్ధుల ♦ నాతండొసంగు
తే॥ గీ॥ చదువు నాయువు నైశ్వర్య ♦ సంతతులను
సతతమొసంగెడునీ దయా ♦ సాగరంబె
కానం దొలుతను సిరిగోల్తు ♦ గావరావె!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౭

సీ॥ ముమ్మూర్తులను గన్న ♦ మోదమొల్కిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బె నేని
ముగురమ్మలను గన్న ♦ మోదమబ్బిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయెనేని;
దివ్యలోకంబుల ♦ దేజరిల్లిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బెనేని;
శిష్టత్వ మొనగూడి ♦ శ్రేయ మొదవినట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయెనేని;
గీ॥ ముగురు మూర్తుల మఱియు నా ♦ మూవురమ్మ
లాదిగాంగల దివ్యుల ♦ యాదరంబు
లందినటు నాకు నీదర్శ ♦ నంబు దేవి!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౮

సీ॥ ఈత నేర్వని యతం ♦ డేటి నీదిన యట్లు
కంఠమాధురి లేని ♦ గానరక్తి
అందని ఫలముల ♦ కఱ్ఱులెత్తిన యట్లు
పుణ్యమే మెఱుఁగని ♦ బురుషముక్తి
మాంచకిన్యాకు సంతు ♦ మహిం గల్గినట్లుండు
బుంస్త్వహీనుని పైన ♦ పాలతిరక్తి
ఉరుబలశూన్యుని ♦ యోధత్వ మట్లుండు
సిల పేదకును గల ♦ యీ పిపాస
తే॥ గీ॥ అక్షర సాహిత్య పాండిత్య ♦ మసలు లేని
కవ్రిల గతిగూడ దయతోడ ♦ గనుము తల్లి
భక్తి ప్రాధాన్య మగుగాక! ♦ శక్తి నియ్యవె
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౩

సీ॥ పద్య ప్రబంధమా? ♦ గద్య ప్రబంధమా?
నాటకంబా యిది? ♦ నవల యగున?
కథలపుట్టయొ లేక ♦ గానధోరణియాన?
వ్యాసమా గాకున్న ♦ యేసుకథయ?
వార్తలందించెడు ♦ వారపత్రికయాన
చిత్తరువుల జూపు ♦ పొత్తమ యిది?
పౌరాణికంబాన ♦ భారతగాథయా?
దేశచరిత్రియా? ♦ హాస్యమాన?
గీ॥ యేటికీ శతకంబు నే ♦ మిపుడు చదువఁ
గలదె లాభంబు? ♦ మాకంచు కలతఁజెందు
నాగరకులకు చదువన ♦ నాగమొసఁగు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౪

సీ॥ పర్వతవర్ధని ♦ పదిలంబుగానందు
సేతుసమీపస్థ ♦ సీమలందు
నలివేలు మంగతా ♦ నెలమివసించును
వేంకటాచలదివ్య ♦ వీధులందు
కనకదుర్గాదేవి ♦ కాపురం బొనరించు
కృష్ణవేణీప్రాంత ♦ గిరులయందు
అన్నపూర్ణాంబిక ♦ యధివసించుచునుండు
జాహ్నవీ పరిసర ♦ స్థలములందు
గీ॥ తల్లి! నీసుస్వరూపంబు ♦ తావకీన
ప్రతిభ లేనట్టి రిక్తమౌ ♦ ప్రాంతమేది?
ఇందునందున యెందున ♦ నీవుగాదె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ గడ్డిపోచను నల ♦ ఘనవజ్రమందున
దారువులోనను ♦ మేరువందు
పూలను, పిందల ♦ పొలుపగు ఫలముల
గాలియందగ్నిలో ♦ కడలిలోన
చలిచీమలోనను ♦ సామజంబందున
దినమండలంబున ♦ నిందునందు
వాలలోపలమరి ♦ పాషాణమందున
జనపదంబుల బెను ♦ వనములందు
గీ॥ మృగములందు, ఖగముల ♦ బన్నగములందు
మనుజులందున క్రిములలో ♦ ననవరతము
వెలయు, నీసుస్వరూపమే ♦ నెలమిదలతు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ అంబుధికన్య నీ ♦ కత్తగారగుగదా
మాకులో టేమింక? ♦ మాతజగతి
సృష్టికర్తుణభార ♦ ధూర్వహుండగుహరి
మామ నీకగు గద్దె ♦ మాకుకొఱత?
వేదాధికారి నీ ♦ విభుడెయయ్యెనుగదా
యేమితక్కువమాకు ♦ నిలనుతల్లి!
విద్యాధికారాన ♦ వెలయుచుండితివీవె
లోపంబు మాకేమి ♦ లోకమాత?
గీ॥ యిహాపరంబు లొసఁగుదు ♦ వీవుకాన
ముక్తి యంరచేతికగునీదు ♦ భక్తతతికి
నేను మేమున్న పైరించి ♦ దారిజూపు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ జగతియందేటికి ♦ జన్మించితిమి మేము?
జన్మమేరీతిని ♦ సఫలతగన?
దారపుత్రాదుల ♦ రాగుబంబు విడు టెట్లు?
ధనధాన్యములకాంక్ష ♦ తప్పు టెట్లు?
దేహాభిమానంబు ♦ దెగగోయు టేరీతి
అడగు టెట్లలో తల్లి! ♦ అహము మాకు?
ఐహిక వాంఛలు ♦ యుంగరించుటదెట్లో
యాముష్మికసుఖంబు ♦ లలము టెట్లో?
గీ॥ ఈషణాశాలల నుడిబడి ♦ దోషకుంప
మందుబడు మమ్మురక్షింప ♦ ముందునిలచి
చేయునందించి నీలోన ♦ చేర్చుకొమ్ము
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౮

శారదాంబా శతకము.

సీ॥ ఒకఁడు నాటకమున ♦ కుప్పొంగిపోవును
కవులూరు నొకనికి ♦ నవలయనఁగ
నొకఁడుపద్యంబుల ♦ కుల్లాసమును జెందు
గద్యమే యొకనికి ♦ హృద్యమగును
బుజ్జి కతలకొకండు ♦ పొంగిపోవుచునుండు
బొమ్మలాటలదృష్టి ♦ బొందునొకఁడు
వీథివార్తలనఁగ ♦ వికసించు నొక్కఁడు
మతపురాణములకు ♦ మోహితుఁడొకండు
గీ॥ ఒకఁడు తనజాతి విభవమే ♦ యొప్పుచుండ
నాదరించు నొక్కరుఁ ♦ డన్యజాతి
యేటికీరుచు లీబుద్ధి? ♦ తెలమి జగతి
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

సీ॥ ధనకాంక్షచే నిన్ను ♦ దలచుచుండు నొకండు
ఖ్యాతికై భజియించు ♦ ఘనుఁడొకండు
ఉద్యోగమునకయి ♦ యుర్వి గోరునొకండు
అధికార దర్పము ♦ నడుగు నొకఁడు
బిరుదునకాసించి ♦ ప్రేమించు నొక్కఁడు
సంతతికై పూజ ♦ సల్పునొకఁడు
భుజబల శౌర్య వి ♦ భూతి కొక్కఁ డడుగును
పరలోక సౌఖ్యసం ♦ ప్రాప్తికొకఁడు
గీ॥ నిన్ను ప్రార్థింతు రందరు ♦ నిజము జగతి
తల్లి! నాకట్టి కోరికల్ ♦ దగులనీక
నిర్మలంబగు నిష్కామ ♦ కర్మనిమ్ము!
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౧

సీ॥ నీరు సంపూర్ణంపు ♦ నిర్మల ప్రేమచే
నరులు సంతృప్తులై ♦ వరలుచుంట
నీరత్నగము యొక్క ♦ నేర్పు పెంపునఁగదా
జనములానంద సం ♦ శ్రియుత నుంట
నీలీల వలనగా ♦ నిఖిల చరాచర
జంతుజాలంబులు ♦ జనన మగుట
నీకృపా రసమె గా ♦ నిఖిలజంతువులకు
జీవనాధారమై ♦ చెలఁగుచుంట
గీ॥ అమ్మ! నీదయ లేకున్న ♦ నణువు మొదలు
బ్రహ్మపర్యంతి మేదైన ♦ బ్రతుక గలదె?
అట్టి నీదివ్యశక్తి నే ♦ నాత్మ గొలుతు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ ౧౨

సీ॥ జనని చేతులలోన ♦ గనులు దెర్వనినాడు
నీకొల్వు సేయుట ♦ నేర్తు మెట్లు?
గోచి కట్టుటయును ♦ గోరడెరుంగనినాడు
నిన్ను సేవింపగా ♦ నేర్తు మెట్లు?
యౌవనాంకురమున ♦ దావి పోకులఁగోరు
నాడు నిన్ మదిలోన ♦ బాడు టెట్లు?
ఘోర సంసారాంధ ♦ కారాన బడునాడు
భవదీయ దర్శన ♦ భాగ్యమెట్లు?
గీ॥ ఇంద్రియంబుల పాటవ ♦ మెల్లయుడిగి
యూరుబొమ్మన కాడు నన్ ♦ గోరి కొనగ
నిన్ను మదినెంచి తృప్తి నే ♦ నెట్లుగందు?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౩

శారదాంబా శతకము.

సీ॥ ఉచిత దానంబుల ♦ నొసఁగఁ జేయుమనిగదా!
యెలమి కొందరికిచ్చి ♦ రెంతొ ధనము?
అజ్ఞానులకు జ్ఞాన ♦ మబ్బ జేయుటకేగా
విద్యనొసఁగితి వల్ల ♦ విమలురకును
దుష్టుల శిక్షించు ♦ నిష్ఠనుంటకుగదా
ఇలదండ మొసఁగితి ♦ వేలికలకు
సకల భూతంబుల ♦ సమదృష్టితోఁగను
మనిగదా ధర్మంబు ♦ లునిచితీవు:
గీ॥ నీవొసంగినయీవిధి ♦ నీతిదప్పి
దుర్వ్యయంబులు చేయుచు ♦ దుష్టజనులు
యుక్తముగు కర్మలొనరింప ♦ నొప్పరైరె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౧౮

సీ॥ విద్యలు, ధనములు ♦ పెదపెద్ద యుద్యోగ
లంధకారంబున ♦ గుందుచుండ్రు
వణిజులు భూస్వాము ♦ లనయంబు స్వార్థులై
నిన్నర నిముసమే ♦ నెన్నుచుండ్రు
కవులు పండితులల్ప ♦ కల్పన లొనరించి
మరి మరి తముదామె ♦ మురియుచుండ్రు
లుబ్ధులు వేదాంతు ♦ లౌకటిమై పెడవాద
ములు చేసి గర్వాన ♦ గులుకుచుండ్రు
గీ॥ రందరన్ని విధంబుల ♦ నాత్మవంచ
నంబు లొనరించుకొనుచుండి ♦ రంబ! ప్రకృతి
ధర్మమూయె తెరంచెడు ♦ దారియేది?
సద్గుణకదంబ జగదంబ! శారదాంబ! ౧౯

సీ॥ సంతానమునకని ♦ చాలనోములు నోచి
కష్టాలు పడినట్టి ♦ కన్నతల్లి
నవమాసములుగర్భ ♦ భాండంబు నందతి
కరుణతో దాచిన ♦ కన్నతల్లి
మలమూత్రములు మోస్యా ♦ మంచు నెంచక వానిఁ
గడిగి పెంచినయట్టి ♦ కన్నతల్లి
చదువు. సాములు నేర్పి ♦ సత్కీర్తి గాంచిన
కడకు నానందించు ♦ కన్నతల్లి
గీ॥ అట్టిమము గన్న తల్లినే ♦ మెట్టుతుదకు
భక్తి భయగౌరవోచిత ♦ భావమునను
సేవలను జేయవలయునో ♦ జెప్పుమమ్మ!
సద్గుణాకదంబ జగదంబ! శారదాంబ! ౧౭

సీ॥ తలిదండ్రులను భక్తి ♦ తనయుండు పోషింప
డయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
పతియాజ్ఞలోనుండి ♦ సతి సేవ సేయదు
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
అతిథి పూజలొనర్ప ♦ డర్థవంతుడు ప్రీతి
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
ప్రజలను సమదృష్టి ♦ ప్రభువు పాలింపడు ?
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
గీ॥ కాలమహిమయో? పరవారి ♦ పాలనంబో? ?
కానబడదయ్యె యింకేమి ♦ కారణంబో?
సాధుజనరక్ష! దుర్జన ♦ సంఘశిక్ష!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౮

౮। బాల్య మానందాబ్ధి ♦ బడిపోవు నావల
కౌమార మాటల ♦ గడచుచుండ
యౌవనంబున మోహ ♦ మావహిల్లుచు నుండ
వార్ధక్యమున శక్తి ♦ వాసిపోవ
స్వార్థ మాత్సర్యంబు ♦ మనుజులకు ప్రియము
లేమిడి తల పైకి ♦ లేవకుండ
దేహ దార్ఢ్యంబాత్మ ♦ దీప్తి నిర్మూలించు
నీరసస్థితి దేని ♦ గోరకుండ
మోనయాసన్నమ, నేదశ ♦ నెట్టి సమయము
ముందు నిను మది దలచుచు ♦ నుండునమ్మ!
కలిని మముబ్రోవుము భక్తి సం ♦ కలితముగను
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!
ఆలుబిడ్డలు భ్రాంతి ♦ లాప్తులు పరిజను
లంత్యకాలంబున ♦ కడ్డురారు
ధనధాన్యరాసులు ♦ ధైర్య ప్రతాపముల్
మరణింపకుండగా ♦ మాన్పలేవు
బిరుదు లుద్యోగాలు ♦ భేషజాడంబరాలు
నవసాన దశకేవి ♦ యడ్డగావు
ఇండ్లు మిద్దెలు మేడ ♦ లీనాము లానంద
వనము లంత్యానకు ♦ బనికిరావు
౯॥ ఏటికీ తుచ్ఛ భ్రాంతులు ♦ యెప్పుడైన
నీపదధ్యానమేగదా ♦ నిత్యపదవి;
యైహికాముష్మికంబుల ♦ కాస్పదంబు
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

సీ|| పుత్రాభివృద్ధికై ♦ వనితను పెండ్లాడి
కాంక్షించి మించిన ♦ కన్నతండ్రి
గోత్రాభివృద్ధికై ♦ కొడుకుం గని చాల
కరుణతో పెంచిన ♦ కన్నతండ్రి
కులగౌరవాధిక్య ♦ ముల రక్షసేయుచు
కష్టాలకోర్చిన ♦ కన్నతండ్రి
సంసారసంసార ♦ సింధువండియు
గడచేటిగోడ ♦ కన్నతండ్రి
గీ|| అట్టి మమ్ముగన్నతండ్రికే ♦ పుట్టుతోడకు
భక్తి, భయము, గౌరవోచిత ♦ భావమునను
సేవలను చేయవలయునో ♦ చెప్పుమమ్మ!
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౦

సీ|| రాజరోగంబున ♦ రాపడి యేడువారు
భూతరోగంబున ♦ బొగులువారు
నేత్రరోగంబున ♦ నీరసించెడువారు
వ్రణబాధ వలసను ♦ వనరువారు
శిరస్సంకటంబుల ♦ స్రుక్కుచుండెడువారు
సంగతి కల్యాన ♦ కృంగువారు
దోషాల నాసరించి ♦ దురపిల్లువారును
ఘనమునో వ్యాధిచే ♦ గ్రాగువారు
గీ|| నగుచు కృశియించి కృశియించి ♦ బొగులుచుండ్రి
కాని భవదీయ రమణీయ ♦ మానసీయ
చరణ సంస్మరణంబును ♦ సలుపరవరు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౧

సీ॥ తల్లిదండ్రులనెందు ♦ దద్దయు భక్తితో
సేవించుచుండుట ♦ పావనంబు
గురుజనంబులఁగన్న ♦ గౌరవములు జోడించి
వినయమ్ముఁ జూపుట ♦ ఘనతరంబు
జీవకోటిని కృపా ♦ భావంబు తోడను
వీక్షించు చుండుట ♦ మోక్షదంబు
మాతృదేశోద్ధార ♦ మహనీయ కృత్యంబుల
వర్తించుచుండుట ♦ కీర్తిదంబు

గీ॥ మాతపితలను గురువుల ♦ మాతృదేశ
సేవకాళిని సతతంబు ♦ బ్రోవఁగల్గు
నతని నడవడి గదనీకు ♦ హితకరంబు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౨

సీ॥ వేషభాషలలోన ♦ వెలలేని ఘనయుక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
వేదమయాచార ♦ విధులలో ఘనశక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గురువృద్ధ భక్తియం ♦ దురుతరంబగు రక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
ఆర్యుల సాంప్రదా ♦ యాదులందున ముక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు

గీ॥ అనుచు మాభారతీయుల ♦ కహరహంబు
బోధలొనరించి వృద్ధికి ♦ బోవునట్లు
దయను వీక్షించి రక్షించు ♦ తల్లిమమ్ము

సీ॥ నీసేవచేతనే ♦ నిఖిల మానవలోక
మత్యంత తేజంబు ♦ నరసియుంట
నీపదధ్యానంపు ♦ నియమము వలననే
యఖిల జనంబొత్కృ ♦ నరసికొనుట
నీధజనాభ్యాస ♦ నియతిచేతనెగదా
ప్రజల కానందంబు ♦ ప్రాప్తిగనుట
నీదు సందర్శనా ♦ మోదముతోటనె గదా
జనులు సౌఖ్యంబుల ♦ మనుచునుంట

తే॥ అరయ నీభక్తిపరులయి ♦ వరలుచుంట
నిత్య సంతృప్తిచే నిరుల్ ♦ నెగడుచుండి
రట్టినీరక్షకిడుదునే ♦ నంజలులను
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౮

సీ॥ పూర్ణ యౌవనభాగ్య ♦ భోగుడైనను నేమి;
సరస వాక్చాతురి ♦ నరయకున్న
రూప రేఖ విలాస ♦ రూఢుడైనను నేమి,
నీతి విద్యలగతు ♦ లెరుగకున్న
ధనధాన్య విభవని ♦ ధానుడైనను నేమి,
దాతృత్వ మిసుమంత ♦ దవులకున్న
రాజ రాజై భువి ♦ రాజిల్లగా నేమి.
పౌరుషౌదార్యముల్ ♦ బడయకున్న
గీ॥ బలము రూపము నైశ్వర్య ♦ ప్రాభవంబు
లుండి ఫలమేమి, భవదీయ ♦ దండిభక్తి
లేకయుండిన జనులకు ♦ లేదుముక్తి

శారదాంబాశతకము.

చీనిచీనాంబర ♦ శ్రేణి కోకట్టుందున
వజ్రవైఢూర్యాలు ♦ వలసి యొకఁడు
పంచభక్ష్యాన్నాది ♦ పలువంటల కోరుఁడు
శృంగార వేషంపు ♦ సొంగులకోరుఁడు
గొప్పమకుటముల నెప్పు ♦ గొలుచుకోరుఁడు
చెడు పనులొనరింప ♦ చెలిమి యొకఁడు
ఉన్నత సౌధంబు ♦ లున్న జోరుఁడు నొకండు
యధికదండంబుల ♦ యొనర నొకఁడు
గీ॥ అంద రన్ని విధంబుల ♦ నట్టె గతుల
ధనము వ్యయపెట్టుచుండిరి ♦ జనని! జగతి
నీకు తృణమేని యర్పింప ♦ నేరరైరి
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!
నీకు మ్రొక్కంగ లేని ♦ నీచకరంబులు
గరము లెట్లవి దేహ ♦ భారముగాక
నీపద ధ్యానంబు ♦ నెరుగ కుండెడువాఁడు
నరుఁ డెట్లు? పాపంపు ♦ కరుడుగాక
నీదు సందర్శన ♦ మోదమందని కనుల్
కనులు గావవి దోష ♦ గనులు గాని
నిను నాత్మ దలపంగా ♦ నేర్వకుండెడి బుద్ధి
బుద్ధి గాదది దొంపి ♦ బుద్ధి గాని,
గీ॥ నీదయా సాగరంబున ♦ నెపుడు మునుఁగకుండు
లిడెడువారలె మనుజులిం ♦ కితరులెల్ల
దనుజులగుదురు గాదె? యో ♦ తల్లి! జగతి
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!

విశ్వ సృష్టికి నేనె ♦ వేరువిత్తునటంచు
దెగనీల్గుచుండెడి ♦ తెగయొకండు
నానాగ్రాసుల సృష్టి ♦ దాయక నేనని
తెగనీల్గుచుండెడు ♦ తెగయొకండు
సృష్టి [illegible] ♦ ♦ కర్తనే నేనని
తెగనీల్గుచుండెడు తెగయొకండు
స్వర్గాసన గురు ♦ స్థానమే నేనని
తెగనీల్గుచుండెడు ♦ తెగయొకండు
గీ॥ ప్రజల పాలింప భరియింప ♦ ప్రభుడ నేన
యంచు తెగనీల్గుచుండెడు ♦ నాతడొకడ
నగుచు, పొగరున సృష్టి ♦ బాగడ్చెరి
పద్మజాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౮

వేదాధ్యయనమిల ♦ లేదాయె ననువారె
ఆంగ్లంబు జపవగా ♦ సంగలాస్తురి
ఏకపత్నీత్వంబు ♦ నెలమిగోరెదు వారె
పరసతీరతులయి ♦ తిరుగుచుంద్రు
నాకమర్త్యము మన ♦ కవసరంబనువారె
చిల్లరజగడాల ♦ దుర్లిల్లుచుంద్రు
ధర్మశాస్త్రంబుల ♦ మర్మజ్ఞులేయెప్డు
కర్మబాహ్యాత్ములై ♦ గ్రాలుచుంద్రు
గీ॥ లోన నొక్కటి వెలుపల ♦ బూనుటొకటి
చెప్పుటొక్కటి నిజముగా ♦ చేయుటొకటి
యగుచు చరియించుచుండిరీ ♦ యవనిజనులు
పద్మజాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౯

సీ॥ సంఘసంస్కరణమే ♦ సకలార్థదంబని
యాసచేశ్రిమపడు ♦ నాతిడొకడు
విద్యాభివృద్ధియే ♦ వెసనిచ్చు మోక్షమం
చాలోచనలు చేయు ♦ నార్యుడొకడు
రాజకీయంబాత్మ ♦ తేజమీయుట నిజం
బంచు భాషించెడు ♦ నాతిడొకడు
మతివృద్ధి మానవ ♦ హితకరంబని యెంచి
యత్యంతకృషిసల్పు ♦ నాతడొకడు

గీ॥ నగుచుకాలంబు పోబుత్తు ♦ రిమ్మ! సరులు
నిత్యమగునట్టిపదవియే ♦ శివటంచు
ముక్తిగనుమార్గ మెరుగరు ♦ మూఢమతులు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! .౦

సీ॥ వేదపాఠార్హులు ♦ విప్రులేయగు టేమి?
యితరులా విద్యల ♦ కేల తగరు
మగవారు చదువగా ♦ దగువారలగు టేమి?
వనితలందులకేల ♦ పనికిరారు
మరల పెండ్లేటికి ♦ పురుషులకొప్పును?
స్త్రీలకా శాస్త్రంబు ♦ చెల్లదేలొ?
అగ్రిజాతులకేల ♦ యధిక మర్యాదలు
నిమ్నజాతులకట్టి ♦ నియతి లేదె!

గీ॥ బాపలే యగ్రిపీఠంబు ♦ బడయు టేమి!
పంచమాదుల నీచాన ♦ నుంచు టేమి;
ఇట్టి భేదంబు లెప్పుడు ♦ గొట్టుపడును?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! -()

సీ॥ నిమ్నజాతులపైన ♦ నెనరేమిలేనట్టి
బ్రాహ్మణులత్యంత ♦ పాపులుగద
ప్రజలసౌఖ్యంబాత్మ ♦ బరికింపగా లేని
భూపుల మోఘులౌ ♦ పాపులుగద
శిష్యకోటికి నీతి ♦ జెప్ప కుండెడు యొజ్జ
లమితమౌ పాపాత్ము ♦ లగుదురుగద
విమల భక్తుల గృప ♦ వీక్షింపఁగాలేని
దేవరలెల్లను ♦ దేవలె గద
గీ॥ కన్న బిడ్డల దయతోడ ♦ గాంచనట్టి
మాతలీకలి యద్భుత ♦ భూతమౌలెగ
యిట్టి దుష్టులు సద్గతు ♦ లెట్టుగందు?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!　౫౯

సీ॥ ఎలుకల భక్షింప ♦ నెంచుచుండెడు పిల్లి
శునకమున్ గాంచియు ♦ వనటజెందు
గప్పల నెప్పుడు ♦ చప్పరించెడు త్రాచు
నమ్మి పేర్వినగనే ♦ సొమ్మసిలును
చెదపుర్వులను బట్టి ♦ విదళించు కుక్కుటం
బటు డేగ నోగిఁగని ♦ కటకటంబడు
కమలమున్ బెండాడు ♦ గాఁగోరు నేనుగు
మృగరాజు పేర్విని ♦ దిగులుజెందు
గీ॥ ఒకటికొక్కటినాహార ♦ మొనరజేసి
వైరములు బెంచి బ్రతుకులు ♦ భారములుగ
జేసి తిదియేటి చెలువమో? ♦ చెప్పతల్లి!
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ!　33

సీ॥ సుస్నాతుడయినంత ♦ శ్రోత్రియుండగు టెట్లు
బూదిఁబూసిన మాత్ర ♦ పుణ్యుఁ డెట్లు
సంధ్యవార్చినయంత ♦ సత్కర్మరతుడెట్లు
జపహోమపరతచే ♦ తపసియెట్లు?
ధనవంతుడగులచే ♦ దాతకాఁబడు టెట్లు?
బలియుడై శూరుడై ♦ ప్రబలు టెట్లు
కల్పనా శక్తిచే ♦ కవియగు టెట్టులు?
వేదపఠన మాత్ర ♦ విప్రుడెట్లు?
గీ॥ ఎట్లు పైవేషభాషల ♦ నెంచుమాత్ర
లోనివైకల్య భావమా ♦ లోక్యమగును!
మేడిపండట్టివారలఁ ♦ గూడనగునె?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩౭

సీ॥ అమ్మా! యనుచు బిచ్చ ♦ గాడన్నమాత్రచే
తనబిడ్డడే యని ♦ తలచునామె
అయ్యా! యనుచు యాచ ♦ కాళియర్థింప నే
తన కొమరుఁడే యని ♦ తలచునతఁడు
అప్పా! యనుచు బిక్షువటు ♦ వేడ నిజముగా
తన తమ్ముడేనని ♦ తలచునాప్త
అన్నా! యనుచు దీను ♦ డాఁడుమాత్రనె శ్రీల
తనతమ్ముఁడేనని ♦ తలచు జనుఁడు
గీ॥ ధన్యతములని యెంచగా ♦ దగునుగాని
బిచ్చగాండ్రిదిగాగల ♦ బీదజనుల
కరుణతో గాంచజాలని ♦ నరులు నరులె?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩౮

సీ|| ధనివంతుడతిక్రూర ♦ మొనరించియుండిన
దండనీయుఁడు గాఁడె ♦ ధరణియందు?
గుర్వుఁడవినీతుఁడై ♦ చరియించుచుండిన
మన్నింపఁబడఁడొకో ♦ మాన్యులందు
దేశాధిపతులు దు ♦ రాశచే పీడింప
భక్తి గన్పడునొకో ♦ ప్రజలయందు
పండితు లత్యంత ♦ పాపవర్తనులైన
శ్లాఘింపఁబడుదురె ♦ సభలయందు
గీ|| జన్నిగట్టులు కర్మంబు ♦ లన్ని విడచి
జగతి మన్నింపఁబడుదురే ♦ జనులచేత
నిట్టివారికి సద్గతు ♦ లెట్టులమ్మ
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩౧

సీ|| విధవా వివాహముల్ ♦ వేదబాహ్యములంచు
దెల్పుచుందురు గదా ♦ యల్పమతులు
ప్రౌఢా వివాహముల్ ♦ పనికిరావంచును
ఘోషించుచుందురుగా ♦ కుమత జనులు
పంచమాదుల గార ♦ వించ రాదంచును
చర్చించుచుందురుగా ♦ ఛాందసులిల
వెలదులు విద్యచే ♦ వెలయరాదంచును
చాటించుచుందురుగా ♦ స్వార్థపరులు
గీ|| మనుజు లెట్టెట్టుబల్కిన ♦ మాత్రనేమి?
జాతి యుద్ధారకంబగు ♦ సమయమునకు
నీదు సంకల్ప మెవ్వరు ♦ నిల్పగలరు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! 32

సీ॥ శ్రౌతాది కర్మల ♦ లో తెఱుంగని బాప
        డాచార్య పదవికి ♦ నర్హుఁ డెట్లు?
దేవాది దేవుని ♦ దీప్తినే మెఱుగని
        యాతడర్చకుఁడయి ♦ యలరునెట్లు?
ప్రకృతి శాస్త్రజ్ఞాన ♦ భావమే లేనట్టి
        యాతఁడు వైద్యుఁడు ♦ యయిన నెట్లు
ధర్మనిరూపణా ♦ దక్షత లేనట్టి
        యాతడు తీర్పరి ♦ యైన నెట్లు?
గీ॥ స్వీయ ధర్మంబు లెఱుగక ♦ చెలఁగువారు
తోడివారిఁగూడఁబడగ ♦ ద్రోతురమ్మ
పాపకూపంబునం దోరు ♦ లో పుటెట్లు
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ దేవళంబులు గట్టి ♦ దేవుని నెలకొల్పి
        కీర్తి గాంచితినని కేరునొకఁడు
పూజాది కైంకర్య ♦ భోగంబులకు భూము
        లిచ్చితి నేనని ♦ హెచ్చు నొకఁడు
సేవ లుత్సవములు ♦ సేయింతు నేనని
        దీర్ఘాలు దీసెడు దేబె యొకఁడు
స్వామి సామ్మంతయు ♦ సొంతంబుగాఁదిని
        యుర్వింతు నేనను ♦ నధముఁడొకఁడు
గీ॥ వెలసి కీర్తి పరిపూర్ణ ♦ వేత్తలైన
కర్తలెవ్వరో? నాటకీ ♦ పాత్రలెవరో?
ఘనులెవరో? హీనులెవరో? యెఱుగుట కష్టమాయె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ వేదార్థములు చెప్ప • విప్రుడు లేడాయె
బైబులు బోధించు బ్రాహ్మణుండె
పంచ శిఖలుగల్గు • బ్రహ్మచారియు లేడు
క్రాఫింగు భేదాల • కధికుడతడె
నిరతాగ్నిహోత్రులౌ • నేలవేల్పులు లేరు
బీడి సిగరెట్లన • బీల్చువారె
క్రతుశేషముంగోరు • కర్మఠుల్ లేరైరి
రొట్టె ఉప్మాలడ్లు • గొట్టువారె
గీ॥ సాధుశీలంబు ధర్మంబు • బాముకొల్ప
దగిన యగ్రజు లీరీతి • దారితప్పి
చెడుచు చెఱిపిరి ధర్మాల • క్షేత్రములను
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౪౦

సీ॥ విమలవాక్కళచేత • వెలయగాదగు శిష్య
మూఢమతాంబుధి • మునగవలెనె?
స్వేచ్ఛానువర్తియై • జీవింపదగు కవి
ధనవంతులను గొల్చి • మనగవలెనె?
భగవంతు గొనియాడ • వలసిన పాటకుం
డాటలమేళాల • సమగవలెనె?
సమదృష్టి ప్రజలను • సాకగాదగు రాజు
క్రూరులౌ మంత్రులం • జేరవలెనె?
గీ॥ యుక్తదానంబు నొనరించి • ముక్తినిగన
దగినధనికుడు లుబ్ధుడై • నెగడవలెనె?
కలిని చిత్రము? వేరేమి • కారణంబొ?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౪౧

సీ॥ క్రైస్తవుల్ హిందువు ♦ గౌరవంబును ద్రుంతు
హైందవుల్ క్రైస్తవు ♦ నపహసింత్రు
శిక్కులు తురకల ♦ చెడువారలనుచుందు్రు
తురకలు శిక్కుల ♦ దూరుచుందు్రు
ఆర్యులు బ్రాహ్మల ♦ నాదరింపరు మరి
బ్రాహ్మలార్యాళిని ♦ బరిహసింత్రు
బౌద్ధులు శాక్తేయు ♦ పద్ధతినొప్పరు
శాక్తేయులా బౌద్ధు ♦ సంహరింత్రు
గీ॥ మతము దైవము వేదము ♦ మాటమీద
నీతియణుమాత్రమును లేక ♦ జాతియుద్ధ
ములను మునిగిరి మానవుల్ ♦ కలినితల్లి
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౨

సీ॥ ద్వైతి యద్వైతుల ♦ దరిఁ జేరనీయడు
అద్వైతి ద్వైతుల ♦ నణపఁగోరు
వైష్ణవుల్ శైవుల ♦ వదరునాడుచు నుందు్రు
శైవుడు వైష్ణవు ♦ జెంగనాడు
సంసారి మెచ్చడు ♦ సన్యాసి యాగంబు
సన్యాసి సంసారి ♦ మాన్యుడనఁడు
కర్మఠుల్ యోగులు ♦ గారు లటంచుచుందు్రు
యోగులా కర్మిష్ఠు ♦ నొప్పుకొనరు
గీ॥ మతములను పేరజగతిలో ♦ మానవాళి
నొకరి నొకరాడు ద్వేషించు ♦ చొప్పిరమ్మ!
ఐకమత్యంబు కెట్లుమా ♦ కబ్బునమ్మ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౩

సీ॥ గ్రామసంఘోద్యమ ♦ కర్తనై తిరిగదా
ఘనుడ నేనంచును ♦ గోలునొకడు.
గ్రంథాలయోద్యమ ♦ బాంధవుండనుగదా
వెలితినాకేమని ♦ కులుకునొకడు
గ్రంథముల్ రచియించి ♦ గణుతికెక్కితిగదా
తక్కువేమనిచాల ♦ నిక్కునొకడు
పత్రికాధిపుడనై ♦ ప్రతిభ నందితిగదా
కలదె లోపంబని ♦ దలచునొకడు
గీ॥ దేశహితమునుగోరుచు ♦ దేజరిల్లి
నేను నేనని యతిశయ ♦ మూనిరయి.
పాపులగువారికేగతి ♦ జూపెదమ్మ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮౩

సీ॥ బ్రాహ్మణుల్ గాయత్రి ♦ బాయ గోరుచు సంధ్య
దక్కువారలు గాని ♦ దాల్చనేల?
ధనికు లర్థముదాచ ♦ దంటాలు పడుచుండ
తక్కువారలుదాని ♦ దడవనేల?
సంతానవతి చాల ♦ చింతలు బడుచుండ
సంతతి కితరులు ♦ సనగనేల?
ఉద్యోగులెల్లరు ♦ నురులలోనుంటి మం
చన నన్యులందుకై ♦ పెనగనేల?
గీ॥ ఒకరు డొక్కటి నిరసింప ♦ సుకమటంచు
నితరు దద్దాని గోరు టి ♦ దేమి వింత?
నీదు లీలలె యీరీతి ♦ నెగడనేమొ?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ ౮౪

సీ॥ తల్లిని పూజింప ♦ నొల్లకుండెడువాడు
సవతి తల్లికి పూజ ♦ సల్పు టెట్లు?
తండ్రిని పోషింప ♦ దప్పటంచనువాడు
పినతండ్రి నేరీతి ♦ పెద్ద జేయు
భగవదుత్తరువుల ♦ మిగులుచుండెడువాడు
గురునాజ్ఞ లెట్టుల ♦ గొప్ప-జేయు?
తోడబుట్టుల నెప్డు ♦ దూషించుదుర్మార్గు
డితరుల నేరీతి ♦ హెచ్చుచేయు?
గీ॥ వేదముల నింద జేసెడు ♦ వెఱ్ఱిజనము
లువ పురాణంబు లెట్టుల ♦ నొప్పుకొందు
రిట్టినాస్తికవాదుల ♦ కేవి గతులు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౭౮

సీ॥ రూపవంతునకుఁ గు ♦ రూపిణి లభియించు
జక్కని చుక్కకు ♦ జిక్కుఁగోతి
ఐశ్వర్యవంతున ♦ కమరదు సంతతి
బిచ్చగానికి సంతు ♦ పెంపుగాంచు
ధనవంతునకు తిండి ♦ దిన బుద్ధి పుట్టదు
నిరుపేద తిండికై ♦ నెమకుచుండు
భార్యకు భర్తపై ♦ భ్రమ లేక పోవును
ఉపపతి విటునిపై ♦ నంచు ప్రేమ
గీ॥ ఏమిటికి తారుమారులు! ♦ తెలుగుపుమమ్ము
జీవులొనరించు నేరమా? ♦ దేవ దేవి!
తావకీన ప్రభావమా? తల్లి చెపుమ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౯

సీ॥ వెలయాలి నాసించు ♦ వెంగలి యొకడును
కులసతి విడనాడు ♦ కొంటె యొకడు
పితరంబుల గాసి ♦ పడుచు నొక్కండును
ధనమెల్ల సంబును భూమి ♦ దాచునొకడు
ఇతరుల రాజభృత్తి ♦ సేవగించునొకండు
తనకులవిభవమే ♦ దలచునొకడు
కన్యాకట్నంబు జేయ ♦ గోరుచొక్కండును
మేలు నెప్పుడు జేయ ♦ జాలకొకడు
గీ॥ ఒకడు చేసిన సత్కార్య ♦ మొప్పడొకడు
తానొసర్చిన శాస్త్రమే ♦ ధర్మమంచు
వలదు నొక్కరు డిదియేమి ♦ పోలుపు తల్లి?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౭౯

సీ॥ గంజనీళ్లను దృప్తి ♦ గనుచుండు నొక్కండు
కలుదాగివి యుప్పొంగ ♦ నల్లునొకడు
కాఫి ఉపాహారలడ్లు ♦ గాంక్షించు నొక్కండు
బ్రాంది సారా నీళ్ళ ♦ భ్రమయు నొకడు
ఎంగిలి చుట్టకే ♦ పొంగిపోవు నొకండు
సిగరెట్లు వాంఛించి ♦ చెలగునొకడు
అర్థాంగి పొందుకే ♦ హర్షించు నొక్కండు
పరనారి రతమున ♦ కులుకు నొకడు
తే॥ గీ॥ ఏటికేవట్టు లీస్థితు ♦ లేర్పరించి
కోర్కెలను గూడ స్థితులలో ♦ కుదురు పరచి
చిత్రనాటక మాడింప ♦ జేసెదమ్మ!
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౮౦

సీ॥ పట్టుదిస్సంబింట ♦ నెప్పునేరనివాడు
దాతృత్వమొప్పగా ♦ దానొసంగు!
విడిగిన వ్రేలికే ♦ నెవ్వనికెయైనఁ దగాతి
యుపకార మేరీతి ♦ నొనరించును
నారుంజై భవముల ♦ నోర్వనేరనివాఁడు
ద్రైకమత్యము నెట్లు ♦ లాదరించు
కాకికిఁ గబళంబు ♦ కడకొసంగనివాఁడు
సర్వసమత్వమే ♦ చాయనెఱుగు
గీ॥ తల్లిదండ్రులఁ బోషింప ♦ నొల్లకుండు
తనయు డెఱుగునె? ధర్మప ♦ ద్ధతుల నవని
నెట్లు తిరియింతు ఈ దోషు ♦ లెరుగ మమ్మ?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౫౬

సీ॥ కొండెవాండ్రనుగూడి ♦ క్రూరవర్తనుఁడయి
తండ్రితో పోరాడు ♦ తనయుఁడొకఁడు
ఆలి దుర్బోధన ♦ లాలించి నింద్యుఁడై
మాతనుదూషించు ♦ నాతఁడొకఁడు
చదువుసాములు నేర్చి ♦ సాహితీపరుఁడయి
గురువుతో గ్రుద్దాడు ♦ క్రూరుఁడొకఁడు
ఐశ్వర్యధుర్యమ ♦ దాంధకారంబున
పరమేశు నిరసించు ♦ పాపియొకఁడు
గీ॥ నగుచు పొగరున చరియింత్రు ♦ జగతియందు
పాప మాదుష్టచిత్తులు ♦ పావనులయి
యిహపరంబుల నిర్దోషు ♦ లెట్టులగుట
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౭

సీ॥ జీతాలు చాలక ◆ మేతలకాసించు
నుద్యోగి కేగతి ◆ యున్నదమ్మ?
భార్యను విడి పెట ◆ పడతికై తిరుగాడు
తుచ్ఛున కేగతి ◆ నిచ్చెదమ్మ?
అసలు వడ్డీగాక ◆ యాస్తి మ్రింగఁగఁ గోరు
ఋణదాత నేదారి ◆ బనుపుదమ్మ?
ఉన్నంతతోఁ దృప్తి ◆ నొందక యాశచే
చెడువారికేగతి ◆ చెప్పుదమ్మ?
గీ॥ స్వీయ దేశీయ వస్తుల ◆ శ్రేష్ఠమెల్ల
గాంచఁ జాలక వెలివారి ◆ కట్టుబొట్లు
గోరు పాశ్చాత్యభాగ్యులేగతి ◆ జెరగలరు?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౩

సీ॥ అందరారోగ్యంబు ◆ నందుచుండిన నన్ను
మరి మరి సూచించు ◆ మానవుఁ డెవఁడు?
అందరు ధనవంతు ◆ లయ్యెదుచో నింక
సన్మానించెడు ◆ వారెవఁడు?
అందరు విద్యలం ◆ దారితేరిరయేని
[illegible] యను నన్ను ◆ నోర్చి పైన
అందరు త్యాగులై ◆ యతిని యుల్లెదలేని
నా బెదరింపుల ◆ నాగు నెవఁడు?
గీ॥ అని తలంచుచు ◆ స్వార్థులీ యవని బరుల
యాయు, రైశ్వర్య, ◆ విద్యాభ్యాసయనముల
గోరి కల్లడ నిరసింతురి ◆ కూరిరమతిని
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౪

సీ॥ కావుకావని కాకి ♦ కారు లరచుమాత్రి
కోవెల కూ యని ♦ కూయకున్నె!
కుక్కలు వెనువెంట ♦ ఘోషించు మాత్రినే
నడువీధి నేఁగు ♦ నడువకున్నె!
కీచు కీచని పుర్వు ♦ గీఁపెట్టు మాత్రినే
తేటి ఝుంకారముల్ ♦ మానువను?
కోతులు చెట్లపైఁ ♦ గూర్చుండి పాంథుల
వెక్కిరించినమాత్రి ♦ వెలితియగునె!
గీ॥ తల్లి! నీరూప దర్శన ♦ తత్పరతను
మందబుద్ధులు కొందరు ♦ బొందకున్న
లోపమా! నీకు! భక్తులీ? లోకులంత
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౭
సీ॥ దేవాలయాలను ♦ దీయింపు మాకిఁకఁ
దెలియవా యిరుకని ♦ ధీయులార
గుళ్లలో శిలలెట్లు ♦ కుడుచు నన్నం" బిక
మాన్యముల్ దీయుఁడో ♦ మాన్యులార
ఉత్సవాల్ సేయుట ♦ కొప్పఁనే దేవుండు
చాలు! మర్యాదయ దిఁక! సరసులార;
పూజ లర్చనలేల ♦ పోదోలుఁడవియెల్ల
మూఢపద్ధతులండి ♦ బూజ్యులార!
తే॥ గీ॥ అనుచు సంకరు లోకకొంద ♦ ఱరచుచుండ్రి
జాతి మత ధర్మముల దుష్ప్రింపు ♦ పాతకులగు
వారి పొంకం ప్రసన్నుఁడు ♦ జేరనీకు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౮

సీ॥ స్నాన సంధ్యాదులు ♦ సల్పుచుండెడి విప్రు
డపకృతు లొనరించి ♦ యలరుచుండె
వేలకు వేలుగా ♦ వేతనంబులు దిను
నుద్యోగి లంచాల ♦ నొప్పుచుండె!
స్త్రీశుల్క నట్టి ♦ గోమరు ప్రియమువారు
వరశుల్క లాభాన ♦ మీరియుచుండె
మడి మడి యంచును ♦ తడి వస్త్రములు గట్టు
తరుణి జారిణియయి ♦ తనరుచుండె
తే॥ నెల్లొ పై వేషభాషల ♦ నెంచునంత
లోని వైకల్యభావ మా ♦ లోక్యమగునె
మడిపండ్లట్టి వారల ♦ గూడనగునె?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౫౯

సీ॥ పల్లెల ప్రముఖులు ♦ పట్టణాల్ చేరంగ
గ్రామ మర్యాద లే ♦ కరణి నిలుచు
సంసారులా జనుల్ ♦ సానివాడల చేర
దాంపత్య ధర్మమే ♦ దారి నిలుచు
మానవు లుద్యోగ ♦ మాసించి యింగ్లీషు
చదువంగ వేద మే ♦ చాయ నిలుచు
యంత్రాలు మనుజుల ♦ యక్కరల్ దీర్పంగ
దేశీయ వృత్తు లే ♦ దిక్కు నిలుచు
తే॥ రాజు లన్యమతస్థులై ♦ తేజరిలఁగ
స్వీయ దేశీయ మతమెట్లు ♦ చెందు వృద్ధి
క్షేత్రాలయమ్ముల గౌరవ ♦ మెటుల నిలుచు?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౬౦

శారదాంబా శతకము.

సీ॥ ముక్కద్ద మొకనికి ♦ ముచ్చటగాఁదోచు
మింజేరి వాచికై ♦ మరియు నొకఁడు
బయిసికిల్ పైఁగల ♦ భ్రాంతిచే నొక్కండు
మోటారు నెక్కెడు ♦ మోజు నొకఁడు
క్రాపింగు పైఁగల ♦ కాంక్షచే నొక్కండు
పాపట జుట్టున్న ♦ భ్రమయు నొకఁడు
కోటు బూటును వేయ ♦ గోటను నొక్కండు
కోటు నెక్కఘుఁజే ♦ గులుకు నొకఁడు
తే॥ ఇట్టి పాశ్చాత్య పద్ధతు ♦ లిప్పుడు బూని
భరతమాత సుపుత్రులు ♦ భ్రష్టులైరి
ఏడిగతి జాతిధర్మంబు ♦ లెట్లు నిలుచు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౭౯

సీ॥ తమిదయుంబలి ద్రావి ♦ తెగఁ గష్టపడు పేద
పెద్ద సంసారముఁ ♦ దిద్దుకొనుచు
మృష్టాన్నముఁ దిని ♦ తుష్టినొందక ధని
యాశచే గృశియించు ♦ నంతిపురిని
వాణి గృహీతయై ♦ పడతియే పతిమసి
పేద కుటుంబముఁ ♦ బెంపు సేయుఁ
గులకాంతలను వీడి ♦ వెలకాంతలకు జిక్కి
ధనికుండు పదమున ♦ వసటఁ జెందు
తే॥ పేదకును గల సంతృప్తి ♦ లేదు ధనికి
గలుగు వారికి మహాశల ♦ గలుగుచుండి
సిరి మహామందె యారీతి ♦ నెగడుచుండె
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౮౦

సీ॥ మహిమనెఱింగి తాన్న ♦ సారముల్ గోత్రము
నాడంబుల్ చెప్ప ♦ లౌనగును?
స్వప్నమా మానసి ♦ ...గోత్రమునాను
క్షీరోదకము నెప్ప ♦ గోరుకొనెను!
తరుల ఫలములు ♦ ...మెక్కి
వాడేల? పిందల ♦ వాంఛ జేయు
...ఆలాపనా ♦ సారజ్ఞ జేటికి
మొరటు కర్మల జేయ ♦ ...
గీ॥ నాస్తికత్వంబు నిహపర ♦ మాదిగన్న
సకలపరమార్థములు విన్న ♦ సజ్జనుండు
పదధ్యానమున వీడ ♦ నేర్చునెట్లు?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

ఆలింగధనమెల్ల ♦ నాలించి పొందుగుతో
గంధ్యములు నలుపుట ♦ ఘనత యగునె?
న్యాయవాదినమ్మినరు ♦ హీనయుంగును విని
తీర్పు చెప్పుట ♦ తెలివియగునె?
తాగుబోతు చెప్పు ♦ మార్పుమాటలనమ్మి
...ప్పులోనర్పు ♦ గొప్పయగునె!
మోసగాండ్రొసంగు ♦ వేసబాసలనమ్మి
యాశకుఁ లోనగు ♦ టర్థమగునె?
గీ॥ పసుపు ముఱుగుల దాబుల ♦ భ్రాంతిచేత
సత్యమగు వస్తువును వీడ ♦ నీతియగునె?
మాయలోఁబడి నీమూర్తి ♦ మరువనగునె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ|| గణికకు విటునిపై ♦ గలుగునే మోహంబు?
కాసులో, మాడలో ♦ గంటబడక
తల్లిబిడ్డలకష్ట ♦ దశకుచింతించునే?
మంత్రిసామియు కట్న ♦ భ్రాంతిపడక
ప్రజలసౌఖ్యమునకు ♦ బరితెంచగలరె?
పన్నుల్ గైకొను ♦ పాటుగాక
సేవకు కష్టంబు ♦ చింతించునే దొర
తనదులాభంబునే ♦ గనునుగాక
గీ|| అప్పుదీర్చెడివానిగా ♦ తిప్పలెల్ల?
తలచునే గతి ఋణదాత ♦ తనకుకాసు
లోటులేకుండజమపడు ♦ పాటుగాక?
సద్గుణకదంబ జగదంబ శారదాంబ
సీ|| అర్థగాంభీర్యాన ♦ నలరుచుండుకయితి
కానందమొందెడు ♦ నధికుడొకడు
తేటమాటలనొప్పు ♦ దేశికవిత్వంబు
నాదరించుచునుండు ♦ నాతడొకడు
చిత్రబంధంబుల ♦ జెలగుకవిత్వమే
శ్లేషమంచుచును ♦ జెప్పునొకడు
కఠినపదంబుల ♦ గ్రాలుకవిత్వమే
హెచ్చటంచును జాల ♦ మెచ్చునొకడు
గీ|| సరసభావార్థమాధురీ ♦ భరితమైన
కవితకొక్కరుడలరగా ♦ గలడుగాని
నిన్నునుతిచేయు కయితంబు ♦ నెన్నరెవరు
సద్గుణకదంబ జగదంబ శారదాంబ!

సీ॥ కూటసాక్ష్యము లొసఁగ ♦ కోటి చెప్పినవాఁడు
ఘనుఁడయి వీథిఁ గ్రా ♦ లుచునుండె;
లంచాలు దిగమ్రింగు ♦ క్రూరుఁ డెప్పుడు ద్రోఁగి
నాఘనకర్మమె ♦ వాసిగాంచె
ఖలాత్ములు నమ్మక ♦ నీతిమార్గము వేద
వాతినటంచుఁ ♦ బల్కి విప్ర
కడుదారి తిరుగాడు ♦ చెడువాఁడె పెద్దయై
తిరువులఁ జెప్ప ♦ దిప్పుడు చూడఁ
గీ॥ అనృతవాదులు లంచగాం ♦ డ్రార్ద్రియైన
కూళలీకలిఁ బ్రబలుచు ♦ గొప్పవారి
ఘనత నడఁగింపఁ! బడుపాట్లు! ♦ కంటె తల్లి!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౬౯

సీ॥ తమవి గాకుండెడు ♦ తగవులలో దిగి
కాలంబు నెట్టులో ♦ గడుపు చుందురి
పెరవారి తగవుల ♦ పెంపొనరించుచు
దుశ్చింతలోఁ బడి దొర్లుచుందురి
తప్పుపలింపులఁ ♦ దగ సృష్టి జేయుచు
గయ్యల బెంచఁగా ♦ గ్రాలుచుందురి
ఒకరిపై చాడీల ♦ నొకరితో దెల్పుచు
కుత్సితమతులయి ♦ మెలఁకుచుందురి
గీ. నీతివర్తన మెల్లను ♦ మూలఁగలిపి
పాపకార్యంబు లొనరింప ♦ బాటువడుచు
నిన్ను ధ్యానించు టెఱుగరు ♦ నీచులవని
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౦

సీ॥ అప్పు గైకొను వేళ, పెనుగాను నుండి
ఋణము తీర్చ చేయుచో • గొణుగుకొనును
పెండ్లి యయ్యెడుదాక ప్రేమించి పెద్దల
తలపుల విడనాడ • దారిజూచు
ముదుసలిని గనుదాక • వడవడంకుచునుండి
యాప్తుని భక్తికై • యాశ్రయించును
రుజ బాయుమట్టుకే • రోగి వైద్యుని వేడు
వెండియాతని • గనకుండ దిరుగు

గీ॥ చదువు నేర్చుచు గురువుల కొదిగి యుండి
పిమ్మటను గేలి సేతురే • మమ్మ! ధాత్రి
లెక్కలు దీర నిరసించు • టర్హమగునె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ కొనియాడుచుందురే! • కుమతు లెయ్యెడ నైన,
పవిత్రకులాచార సంబంధములను
చవిజూచుచుందురే! • స్వార్థులెయ్యెడ నైన
నుపకారమొసగెడు • నురుఫలంబు
దర్శించుచుందురే! • దౌర్భాగ్యులెందైన
సృష్టి నిర్మాణంపు • చిత్రములను
కాంక్షించుచుందురే • కఠినాత్ము లెప్పుడైన
ప్రజల కష్టంబులు • బాయుగతులు

గీ॥ మ్రొక్కలిడుదురే నాస్తికు • లెక్కడేని
నెల్ల జగముల కానంద • మిచ్చునట్టి
భవ్య భవదీయ మూర్తికి • దివ్యమాత!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ పడకటింటను బైన ♦ బడసి యెందుల లెట్లు,
సారాయి పాపులో ♦ శాంతమెట్లు?
అంగడివీధిలో ♦ నంటు నిసిదెట్లు?
రాజసీమ శృంగార ♦ రసమదెట్లు?
గాలిలో గలజ్యోతి ♦ కదలకుండుట యెట్లు?
నిలకడలేని మనసు ♦ నిలుచు టెట్లు?
సాంసారికుల లోన ♦ జ్ఞానమబ్బుట యెట్లు?
బందిలో స్వాతంత్ర్య ♦ భావమెట్లు?
గీ॥ అట్టి యీ మాయ సంసార ♦ మందమునిగి
కొట్టుకొనిపోవు నాకిక ♦ కూడ ముక్తి
నెట్లు తెలియింప వలయునో ♦ యెరుగమమ్మ?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౯

సీ॥ పతి కేమనాడుచు ♦ బరువును విడనాడు
పరమ గయ్యాళియౌ ♦ భార్య యేల?
అన్న వస్త్రాదులనైన ♦ నొసంగక
పెను బాధలను బెట్టు ♦ పెనిమి టేల
కష్టసుఖంబులు ♦ గని కావ లేనట్టి
క్రూరుడౌ యధిపుని ♦ కొల్వ దేల?
స్వామికి గీడును ♦ స్వాంతమందెంచెడు
చెడుభటు డొనరించు ♦ సేవయేల?
గీ॥ జాతి కుల గౌరవంబుల ♦ నీతితోడ
నిలుపజాలని కొడుకేల? ♦ నిన్ను భక్తి
గొలువ నేర్పని తండ్రియు ♦ గురువు నేల?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౬౦

శారదాంబా శతకము